# విద్యార్థులకు సర్వేపల్లి ఆదర్శం..

– పాఠశాల హెచ్ఎం బి.ఉచ్చీరప్ప, కరస్పాండెంట్ రఘునాథ్ – ఘనంగా ఎఫ్ఆర్ హైస్కూల్‌లో గురుపూజోత్సవ వేడుకలు



**దేవనకొండ, సెప్టెంబరు 6, ప్రభాతవార్త;** నేటి విద్యార్థులకు దివంగత భారత రాష్ట్రపతి శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణను ఆదర్శంగా తీసుకుని విద్యాభ్యాసాన్ని కొనసాగించాలని పాఠశాల హెచ్ఎం బి.ఉచ్చీరప్ప, కరస్పాండెంట్ రఘునాథ్ చెప్పారు. మండలకేంద్రమైన దేవనకొండలోని ఎఫ్ఆర్ హైస్కూల్‌లో ఘనంగా గురుపూజోత్సవం నిర్వహించినట్లు కరస్పాండెంట్ రఘునాథ్ తెలిపారు. ఈ సమావేశానికి పాఠశాల హెచ్ఎం ఉచ్చీరప్ప అధ్యఓత వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ నేటి సమాజంలో దివంగత సర్వేపల్లి రాధాకృష్ణన్, అబ్దుల్‌కలాంల జీవిత అనుభవ గ్రంథాలను చదివి విద్యార్థులు ఆదర్శవంతంగా ఉండాలన్నారు. చిన్నప్పటి నుంచే క్రమశిక్షణతో, వినయ, విధేయతలతో ఎవరైతే విద్యను అభ్యసిస్తారో వారు ఉన్నత శిఖరాలను అందుకుంటారని తెలిపారు. ఎఫ్ఆర్ స్కూల్‌లో పనిచేస్తున్న 30 మంది ఉపాధ్యాయులను దుశ్శాలువాలు, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు గోపాల్, షబానా, శ్రావణి, లక్ష్మి, స్రవంతి, రంగస్వామి, హేమలత, ఉషారాణి, ఎస్ఎండీ టబాషా, పరమేశ్, చంద్రకళ, భవానీ, ఉమా, లక్ష్మి, శాంతి, మహేశ్వరి, జాహిద, భారతి, నాగవేణి, బద్రున్నిసా, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి 1464 మెట్రిక్ టన్నుల యూరియా

– రైతులు అవసరాని ్న బట్టి యూరియా కొనుగోలు చేయాలి

**పాములపాడు రూరల్, సెప్టెంబర్ 6,ప్రభాతవార్తః**



పాములపాడు మండలానికి 1464 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చినట్లు మండల వ్యవసాయ అధికారి మహేశ్వరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాలకు 643.3 మెట్రిక్ టన్నులు, మద్దూరు 122.85 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్లు 697.91మెట్రిక్ టన్నుల యూరియా వచ్చినట్లు తెలిపారు. వేంపెంట, మిట్టకందాల గ్రామాల్లో రైతులకు యూరియా పంపిణీ చేశామని తెలిపారు. రైతులు ఎలాంటి అందోళన చెందాల్సిన అసవరంలేదని అవసరం ఉన్నంత వరకే యూరియా కొనుగోలు చేయాలని అనవసరంగా ఎక్కువకొని స్టాక్ చేసుకుంటే అవసరం ఉన్న రైతులు ఇబ ్బందులు పడతారని యూరియా ఇంకా మండలానికి వస్తు ందని అందోళన చెందాల్సి న అవసరం లేదన్నారు.

## రజక మహిళను హాత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**పత్తికొండ, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :**



శ్రీకాకుళం జిల్లాలో రజకులపైన దాడులు 68 ఏళ్ళు పైబడిన ఒక రజక మహిళను దారుణ హాత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కారన్న డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీకాకుళం జిల్లా కొత్తవలస గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరు మంది రజకుల తలలు పగులగొట్టి, మహిళను దారుణంగా హాత్య చేయడం చాల సిగ్గు చేటన్నారు. ఈ సంఘటనను చేతి వృత్తిదారుల సమాఖ్య తీవ్రంగా ఖండిస్తుందని, వెంటనే దాడులకు పాల్పడిన వారిని అరెస్టు చేసి జీవిత ఖైదు శిక్షను విధించాలన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం .జిల్లా అధ్యక్షులు పెద్దయ్య మాట్లాడుతు భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్స రాలు అయిన రజకులపై దాడులు ఆగడంలేదని, ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు ఇచ్చిన ఎస్సీ జాబితాలో చేర్చుతామని చెప్పారని, వెంటనే రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షులు సి.వీరేష్, ఉపేంద్ర పాల్గొన్నారు.

## పరిమితికి మించి ఎక్కించుకుంటే.. పోలీసులు చర్యలు

**కోవెలకుంట్ల, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :**



అటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని ప్రమాదాల బారీ పడవద్దని యస్ఐ మల్లికార్జునరెడ్డి అటోడ్రైవర్లకు సూచించారు.శనివారముకర్నూలు రేంజ్ డిఐజి కోయప్రవీన్‌జిల్లా యస్‌పి అదిరాజ్‌సింగ్ రాణా డియస్‌పి వినోద్, సిఐ హనుమంతునాయక్ అదేశాల మేరకు అటో డ్రైవర్లలకు అవగాహణ కల్పించారు. ఈసందర్భముగా స్థానిక బనగానపల్లె సర్కిల్ వద్ద డ్రైవర్లతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఖచ్చితంగా లైసన్సుతో పాటు యూరిఫారము, అలాగే ఇన్సు రెన్సు లాంటి రికార్డులు అన్ని కలిగి ఉండాలని చెప్పారు. అలాగే కూలీ డబ్బులకోసం అశపడే వ్యవసాయ కూలీలను పరిమితికి మించి ఎక్కించుకుని వారిని ప్రమాదాలు బారీన పడకుండా చూడాలని చెప్పారు. అలాగే చేయ్యడము వల్ల మీకు కూడా ప్రమాదాలు కలుగ వచ్చునిన దీనితో మిమ్మునలు నమ్ముకున్న మీ కుటుంబాటు వీదిన పడతాయని చెప్పారు.

## బోధనేతర కార్యక్రమాల వద్దు.. బోధనే ముద్దు.. : ఎస్టీయూ

నూతన మూల్యాంకన విధానం రద్దుచేసి పాత పద్ధతినే కొనసాగించాలి : 30 మధ్యంతర భృతి ప్రకటించాలి.

**ఆదోని, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :**




ఉపాధ్యా యులకు బోధనేతర కార్యక్రమాల బాధ్యతలను తప్పించాలని ఎస్టీయూ రాష్ట్ర పురపాలక కన్వీనర్ జి.వీరచంద్ర యాదవ్,జిల్లా ఉపాధ్యక్షుడు వి.రమేష్ నాయుడు డిమాండ్ చేసింది.శనివారం ఆదోని పట్టణంలో పలు పాఠశాలల్లో జరిగిన ఎస్టీయూ సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సంఘ నాయకులు పాల్గొన్నారు. విద్యార్థులకు పాఠాలు బోధించాల్సి న ఉపాధ్యాయులను పలు రకాల యాప్లు, ఆన్లైన్ పనులు, శిక్షణా తరగతు లంటూ ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. నూతనంగా ప్రవేశ పెట్టిన మూల్యాంకన పత్రాలు ఉపాధ్యాయులకు అగ్ని పరీక్షగా మారాయన్నారు. వీటిని వెంటనే ఉపసంహరించి పాత పద్ధతిని కొనసాగించాలని డిమాండ్ చేశారు.పీఆర్సీ కమిటీ చైర్మన్ నియమించాలని, 30 మధ్యంతర భృతి వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మధ్యలో మనం చూస్తున్న, వింటున్న వార్త ప్రస్తుతం పనిచేస్తున్న ఉపాధ్యాయులకు టెట్ అవసరం అనే విషయంపై స్పందిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం టెట్ అమలు మార్గనిర్దేశాలు జిఓ.ఎమ్ ఎస్. నెంబర్.51, తేది. 16042011. పేరా 11 ప్రకారం టెట్ అమలుకు ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయించడమైనది అనే విషయం తెలియజేశారు. ఎస్టీయూ నాయకులు రవి, భీమరాజు,లోక్య నాయక్,శ్రీనివాసులు,శ్రీరాములు,గంగా నాయక్,విజయ్ పాల్గొన్నారు

## ప్రాథమిక వ్యవసాయ పరపతి నూతన భవనానికి స్థలం కేటాయించండి

**ఆత్మకూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :**



రైతన్నల కోసం ఏర్పాటు చేసిన ఆత్మకూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘానికి శాశ్వితంగా నూతన భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించి నిధులు మంజూరు చేయాలని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి ఆత్మకూరు సింగిల్ విండో చైర్మన్ షాహబుద్దిన్, టిడిపి పట్టణ అధ్యక్షులు జెట్టి.వేణుగోపాల్, సొసైటి సభ్యుడు రమేష్‌లు శనివారం ఎంఎల్‌ఏకు వినతి పత్రం అందజేశారు. సింగిల్ విండో చైర్మన్ మాట్లాడుతూ రైతుల కోసం సబ్సిడి రుణాలు, ఎరువులు, విత్తనాలు ఆయిల్ ఇంజీన్లు అందిస్తున్న సొసైటికి శాశ్విత నూతన భవనం ఏర్పాటు చేసే విదంగా ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని వివరించారు. ప్రత్యేక గోడౌన్‌ను ఏర్పాటు చేసి ఎరువుల నిల్వలను ఉంచే విదంగా కృషి చేస్తున్నామని తెలిపారు. రైతన్నల కోసం కూటమి ప్రభుత్వంలో అన్ని విదాలుగా ముందుంటామని వివరించారు. ఆత్మకూరు వ్యవసాయ ప్రాథమిక పరపతి సంఘానికి నూతన భవనం నిర్మించే విదంగా ఎంఎల్‌ఏ భరోసా ఇచ్చారని వివరించారు. వీరి వెంటా సొసైటి సీఈఓ నాగేశ్వరరావు, జిల్లా మైనార్టీ సెల్ అధ క్షులు కలిముల్లా, టిడిపి పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు ఫకృద్దీన్, పాల్గొన్నారు.

## వెల్దుర్తి మండలంలో పల్లెకు పోదాం.. కార్యక్రమం.!

– హాజరైన జిల్లా అధికారులు.. – వెల్దుర్తి,రత్నాపల్లి,నార్లాపురం,మల్లెపల్లి గ్రామాల సందర్శన..

**వెల్దుర్తి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :**



వెల్దుర్తి మండలంలోని వెల్దుర్తి, రత్నాపల్లి, నార్లాపురం, మల్లెపల్లి గ్రామాల్లో శనివారం పలె ్లకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. వెల్దుర్తి పట్టణంలో స్పెషల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, మండల తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ, తెదేపా సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్‌తో కలిసి గ్రామ సచివాలయం–1, అంగన్‌వాడీకేంద్రం, జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాల, ప్రభుత్వ సామాజిక ఆరోగ్యకేంద్రం,ఎస్సీ బాలుర వసతిగృహాంను ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు.మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ స్పెషల్‌కలెక్టర్‌తో మాట్లాడుతూ వైద్యశాలలో మౌలికవసతుల గురించి వివరించారు.వెల్దుర్తి పట్టణంలో పలు కాలనీలకు సిసి రోడ్డు కావాలని,రైతుల శ్రేయస్సుకై వంకలో బ్రిడ్జి ఏర్పాటుచేయాలని కోరారు.మెయిన్‌బజార్‌లో ఉన్న నీళ్లట్యాంకులో నీటిని నింపేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరగా స్పెషల్ కలెక్టర్ స్పందించి ఆర్‌డబ్ల్యూయస్ ఏఇ మునెయ్యకు ఆదేశించారు.అనంతరం స్పెషల్ కలెక్టర్,తహశీల్దార్‌తో కలిసి ఎస్సీ బాలురవసతిగృహాంలో ఆర్వో ప్లాంట్ పనిచేస్తుందా అని వార్డెన్ ఉస్మాన్‌ను అడిగారు.ఆర్వోప్లాంట్ ద్వారానే విద్యార్థులకు త్రాగునీటి వసతి ఏర్పాటుచేయాలని సూచించారు.మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం ఇస్తున్నారా అని తెలుసుకున్నారు.విద్యార్థులకు వడ్డించే కూరగాయలు,బియ్యాన్ని పరిశీలించారు.వంటగదిని తనిఖీ చేశారు.అదేవిధంగా ఎస్సీ కార్పొరేషన్ ఈడి కె.తులసిదేవి రత్నాపల్లి గ్రామంలో తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి చిన్నారులకు పోషకాహారం సకాలంలో అందుతుందా అని అడిగి తెలుసుకున్నారు.గ్రామ అభివృద్ధికి కావలసిన విషయాలను తెదేపా నాయకులు క్రిష్ణారెడ్డి,ఆనంద్‌రెడ్డి ఆమెకు వివరించారు. నార్లాపురం గ్రామంలో ఎంపిడిఓ సుహాసినమ్మ గ్రామసర్పంచ్ కోటిరెడ్డితో కలిసి పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ చేసి, గ్రామసచివాలయంలో రికార్డులు పరిశీలించారు. మల్లెపల్లిలో సిరికల్చర్ జిల్లా అధికారి పల్లెకు పోదాం కార్యక్రమంలో పాల్గొన్నారు.



## సీజినల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**నంద్యాల హాస్పటల్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :**



ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాల వలన గ్రామాలలో నీరు నిత్వ ఉండి దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ, మెదడువాపు, మలేరియా, చికెన్ గున్యా ప్రభలే అవకాశాలు ఉన్నాయని కావున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్.ఆర్.వెంకటరమణ తెలిపారు. శనివారం జిల్లా ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా మలేరియా అధికారి పి.చంద్రశేఖర్‌రావు, మరియు అసిస్టెంట్ మలేరియా అధికారి సత్యనారాయణతో కలిసి జిల్లాలో నమోదు అవుతున్న జ్వరాల నివారణ చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి అక్కడ దోమల లార్వాలు వృద్ధి చెందకుండా యాంటీ లార్వాలు ఆపరేషన్ జరపాలని, అఅదే విధంగా ఇళ్ళలో పైరిత్రం స్ప్రేయింగ్ మరియు ఫాగింగ్ తదితర దోమల నివారణ చర్యలు కచ్చితంగా చేపట్టాలన్నారు. అదే విధంగా ప్రతి రోజు ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలచే జ్వరాలపై ఇంటింటి సర్వే చేయాలన్నారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యాక్రమాన్ని పకడ్బంధిగా నిర్వహించి ప్రతి ఇంటిలో ఇంటి చుట్టుప్రక్కల దోమల లార్వాలు గుర్తించి వాటిని నిర్మూలించాలన్నారు. ముఖ్యంగా 15 రోజుల ఒకసారి వసతి గృహాలను మరియు కేజీబీవీ హాస్టళ్ళను,సంధర్శించి దోమల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు.

## నానోయూరియాతో రైతులకు ఎన్నో లాభాలు



**గోనెగండ్ల, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** ద్రవ రూపంలో ఉన్న నానో యూరియా రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని జిల్లా అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ (జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి) వరలక్ష్మి అన్నారు. శనివారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని రైతులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ప్రతి రైతుకు యూరియా కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. అయితే ప్రస్తుతం మార్కెట్‌లో యూరియా బస్తాలకు బదులుగా నానో యూరియా బాటిల్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు.నానో ద్రవరూపంలో ఉండటంతో ఫెస్టిసైడ్ మాదిరిగానే పంటలపై పిచికారి చేసుకోవచ్చునని వారన్నారు.సాధారణ యూరియా 45కేజి బస్తా రూ.266 ఉంటుంది. 35 శాతం నత్రజని మాత్రమే అందుబాటులో ఉంటుంది. దీని పనితీరు రెండు మూడు రోజులు మాత్రమే నన్నారు. ఆదే నానోయూరియా అయితే 500మిలి రూ.225 ఎకరంకు ఒక్క బాటిల్ సరిపోతుందని రవాణ ఖర్చులు కూడా ఉండవని మొక్కలకు 80 శాతం నత్రజని లభిస్తుందని తెలిపారు. దీని పనితనం 10రోజులు ఉంటుందన్నారు.కావున రైతులు ఆలోచించి యూరియా బస్తాలకు బదులుగా నానో యూరియా బాటిల్స్ ను వాడాలని కోరారు. ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ, ఏవో హేమలత,సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## సింగిల్‌విండో అధ్యక్షుడు ఎంపీడిఓకు వినతిపత్రం

**కొలిమిగుండ్ల, సెప్టెంబర్ 6, ప్రభాతవార్తః**



కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని నూతనంగా ఎన్నికైన సహకార పరపతి సంఘం అధ్యక్షుడు అంబటి వివేకానందరెడ్డి ఎంపీడివో శివప్రసాద్‌రెడ్డికి శనివారం వినతిపత్రం అందేశారు. వివరాల్లోకి వెళ్లితే 05-09-2025 సింగిల్ విండో అధ్యక్షునిగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం సొసైటి భవనం సరిగాలేదని తమకు ప్రభుత్వ భవనాన్ని ఒకటి కేటాయించాలని ఎంపీడిఓ శివప్రసాద్‌రెడ్డికి వినతిపత్రం అందజేయడం జరిగిందని అధ్యక్షులు అంబటి వివేకానందరెడ్డి తెలిపారు. మండల టిడిపి ప్రచార కార్యదర్శి శివరామిరెడ్డి, రవి ప్రకాష్‌రెడ్డి, గుర్రెడ్డి, సొసైటి సీఈవో కేశవవర్ధన్ పాల్గొన్నారు.

## కొలిమిగుండ్లలో ఇద్దరిపై కేసు నమోదు

**కొలిమిగుండ్ల, సెప్టెంబర్ 6, ప్రభాతవార్తః**

కొలిమిగుండ్ల మండల కేంద్రంలో కొలిమిగుండ్ల గ్రామానికి జడలమ్మగారి వెంకటేష్ అనే వ్యక్తిపై అదేగ్రామానికి చెందిన బోయ రవికుమార్, శ్రీనివాస్ కుమార్ అనే వ్యక్తులు పాతకక్షలు మనసులో పెట్టుకొని 29-08-2025న వినాయక విగ్రహాల ఊరేగింపులో కొలిమిగుండ్ల ఆర్టీసి బస్టాప్ వద్ద ఉండగా అడ్డగించి కాళ్ళతో చేతులో కొట్టారని జడలమ్మగారి నాగరాజు ఇచ్చిన ఫిర్యాదుమేరకు బోయ రవికుమార్, శ్రీనివాస్ అనే వ్యక్తులపై 126, 115, 351 యాక్టు మేరకు కేసు నమోదుచేసినట్లు కొలిమిగుండ్ల ఇన్‌స్పెక్టర్ అఫ్ పోలీసులు తెలిపారు.

## ఆదోని వైఎస్సార్సీపీ కార్యకర్తకు మాతృ వియోగం

– నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

**ఆదోనిలీగల్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త ;**



ఆదోని వైఎస్సార్సీపీ కార్యకర్త దినేష్ తల్లి రంగవేణి శనివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు చంద్రకాంత్‌రెడ్డి వైఎస్సార్సీపీ కార్యకర్త దినేష్‌ను పరామర్శించారు. రంగవేణి మృతదేహంపై పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. నివాళులు అర్పించిన వారిలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## మిడుతూరు పోలీసు స్టేషన్‌లో మనస్విని ప్రోగ్రామ్



**మిడుతూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** స్తానిక పోలీసు స్టేషన్‌లో శనివారం మనస్విని అనే ప్రోగ్రామ్‌ను ప్రారంభించారు. ఇందులో భాగంగా ఉమెన్ హెల్ప్ డెస్క్ నుండి బి.శిరీష, ఉమెన్ పోలీసు కానిస్టేబుల్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రేణుకదేవి మరియు మహిళా పోలీసుఎస్. అరుణమ్మ అందరితో కలిసి కమిటీని ఏర్పాటు చేశారు. ఈ ప్రోగ్రామ్ ప్రతి శనివారం ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు నిర్వహించడం జరుగుతుం దని ఇందులో ప్రధానంగా ఫ్యామిలీ కౌన్సిలింగ్, ముందస్తు వివాహ కౌన్సిలింగ్,చైల్డ్ మ్యారేజ్ కౌన్సిలింగ్, మరియు భార్యభర్తల కౌన్సిలింగ్ గురించి అవగాహన కల్పించడం జరిగింది.

## చికిత్సల నుంచి కోలుకోలేక.. యువకుడు మృతి

– నిప్పు అంటించుకున్న యువకుడు – హైదరాబాద్ ఆసుపత్రిలో మరణం

**మంత్రాలయం, సెప్టెంబరు 6, ప్రభాతవార్త ;**



మంత్రాలయం మండలం మాధవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని మాలపల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు కోలుకోలేక శనివారం మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు... గ్రామానికి చెందిన బోయ ఉపేంద్ర(21) అనే యువకుడికి గత ఐదు నెలల క్రితం వివాహమయ్యింది. అయితే తన తండ్రి పొలం పనులకు, తన వివాహానికి ఎక్కువ మొత్తంలో అప్పులు చేశాడు. ఈ అప్పులు ఎలా తీర్చాలో తెలియక తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. అప్పులు తీర్చే దారి తెలియక తనకు చావే శరణ్యమని భావించాడు. ఇందులో భాగంగా ఆత్మహత్య చేసుకోవాలని ఈనెల 1వ తేదీన ఇంట్లో ఉన్న పెట్రోల్ తన ఒంటిపై వేసుకుని నిప్పు అంటించుకున్నాడు. కుటుంబ సభ్యులు గమనించి వైద్యనిమిత్తం ఆదోని ఆసుపత్రికి తరలించారు. అయితే గాయాలు తీవ్రంగా ఉండడంతో హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. యువకుడు చికిత్సల నుంచి కోలుకోలేక మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మాధవరం పోలీసులు తెలిపారు.

## గోనెగండ్లలో ఘనంగా గురుపూజోత్సం

**గోనెగండ్ల, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన గోనెగండ్ల తోపాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని ప్రాథమికొన్నత పాఠశాలల్లో శనివారం గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ 137వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.ఈ సదర్భంగా ఎంఈవో నీలకంఠప్ప,ఎంఆర్సీ భవన ం నందు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుంచి భారత రాష్ట్రపతిగా ఎలా ఎదిగారు, ఎంత నిజాయితిపరులో విద్యార్థులకు వివరించారు. చిన్నమరివీడు పాఠశాలలో ఉపాధ్యాయులను విద్యార్థుల తల్లిదండ్రులు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.శ్రీరామ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్రమాణేశ్వరరావు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పలు గ్రామాల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆటపోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. అలాగే పల్లలచే దేశమాత,సర్వేపల్లి వేశాలను వేయించి దేశ భక్తి గీతాలను ఆలపించారు.

## ఆళ్లగడ్డ మండలానికి 155.7 మెట్రిక్ టన్నుల యూరియా

**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త ః**



ఆళ్లగడ్డ మండలానికి 155.7 మెట్రిక్ టన్నుల యూరియా రావడం జరిగిందని ఈ యూరియా మండలంలోని రైతుసేవా కేంద్రాల ద్వారా శనివారం పంపిణి చేశామని ఆళ్లగడ్డ మండల వ్యవసాయ అధికారి యు కిశోర్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని పెరాయిపల్లెలో 19.08 మెట్రిక్ టన్నుల యూరియా 212 మంది రైతులకు జంబులదిన్నెలలో 15.06 మెట్రిక్ టను ్నల యూరియా 170 మంది రైతులకు, నల్లగట్లలో 19.98 మెట్రిక్ టన్నుల యూరియా 212 మందికి, కోటకొండలో 7.38 మెట్రిక్ టన్నుల యూరియా 82 మంది రైతులకు, 23.94 మెట్రిక్ టన్నుల యూరియా 266 మంది రైతులకు పంపిణి చేయడం జరిగిందన్నారు. యూరియా కోసం రైతులు ఏవరు అందోళన చెందాల్సి న అవసరం లేదని యూరియా నిల్వలు పుష్కలంగా ఉన్నాయన్నారు. మండలానికి అవసరమైన యూరియాను తెప్పించి అందజేస్తామని ఆయన తెలిపారు.

## తెదేపా పట్టణ కోశాధికారిగా విజయలక్ష్మి


**ఎమ్మిగనూరు రూరల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**



ఎమ్మిగనూరు మండలం, పట్టణం లో నూతన కమిటీలు వేయడం జరిగింది. ఈ కమిటీ లో పట్టణ ప్రధాన కోశాధికారి పదవిని విజయ లక్ష్మి కి ఇవ్వడం చాలా హర్షించదగ్గ విషయం అని దళిత బహుజనులు తెలిపారు. శనివారం విజయలక్ష్మి నివాసానికి నాయ కులు, కార్యకర్తలు చేరుకొని భారీ గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. విజయ లక్ష్మి మాట్లాడుతూ ఇకపై ప్రతీ పల్లె వాడ,వాడల తెలుగుదేశం పార్టీ జెండా ఎగరివేస్తామని ఆమె పిలుపునిచ్చారు. ఎక్కడ ఏ కార్యకర్తకు అపద వచ్చిన భయపడద్దు అని ఆమె తెలిపారు. దళిత బహుజనులకు పార్టీ పదవులలో సమూచిత స్థానం కల్పించడం అంటే అది బి వి కుటుంబం కె సాధ్యం అని ఆమె తెలిపారు. నాకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే బి వి జయనగేశ్వరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాయకులకు, పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు, ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు.

## గ్రాండ్ పేరెంట్స్ డే దినోత్సవ వేడుకలు

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త ః**




గ్రాండ్ పేరెంట్ ్స డే దినోత ్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానికమాధవనగర్‌లోని నారాయణ పాఠశాలలో ఏజీఎం అన్వర్‌బాష అదేశాల మేరకు తాతయ్య అమ్మమ్మల దినోత ్సవ సంబరాలు ఘనంగా జరిగాయి. గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలకు ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్ ముఖ్య అతిథిగా హాజరయి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు రాబోవు తరాలకు తీపిగుర్తుగా తాతలు, ముత్తాలు నిలుస్తారన్నారు. సాంకేతికంగా భారతదేశం అభివృద్ధి చెందినప్పటికి మొబైల్ దగ్గరయినప్పటి నుంచి మానవ సంబంధాలు దూరమవుతున్నాయన్నారు. చిన్నారుల తాతయ్య, అమ్మమ్మల వేషధారణ అకట్టు ్కున్నాయన్నారు. ఈసందర ్భంగా నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వైస్ ప్రిని ్సపాల్ రాధ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులకు మంచాలు పంపిణి చేసిన మాండ్ర

**కొత్తపల్లె, సెప్టెంబర్ 6, ప్రభాతవార్తః**



కొత్తపల్లెమండల గోకవరం గ్రామంలో భక్తకన్నప్ప గురుకులంలోని గిరిజన విద్యార్థులకు సౌకర్యార్థం కొరకు 15 డబుల్ డెక్కర్ ఐరన్ మంచాలు నంద్యాల టిడిపి ఇంచార్జీ మాండ్ర శివానందరెడ్డి, నందికోట్కూరు టిడిపి మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాద్‌రెడ్డిలు విరాళంగా మంచాలను పంపిణి చేశారు.వారు మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు మంచిగా విద ్యను అభ్యసించి అభివృద్ధి చెందాలని వారు అకాంక్షించారు. సేవా కేంద్ర కార్యవర్గం, అవాస బృందం, విద్యార్థులు మాండ్ర శివానందరెడ్డకి ధన్యవాదాలు తెలిపారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**తుగ్గలి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :**



గ్రామ ప్రజలందరు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బొందిమడుగుల సర్పంచ్ చౌడప్ప, సర్పంచ్ గౌరవ సలహాదారుడు ప్రతాప్ యాదవ్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామంలో ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ ఆదేశాల మేరకు తడి చెత్త పొడి చెత్త బుట్టలను పంపిణి చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలి అనే భావనతో ప్రతి ఇంటికి చెత్తబుట్టలనుపంపిణి చేయడం జరిగిందన్నారు. ఉప సర్పంచ్ కౌలుట్లమ్మ, పంచాయితీ కార్యదర్శి శ్రీనవాస్‌నాయక్, తలారి రాముడు, వడ్డే రవీంద్ర పాల్గొన్నారు.

## ఘనంగా గురుపూజోత్సవం

**దేవనకొండ, సెప్టెంబరు 6, ప్రభాతవార్త;**

మండలకేంద్రమైన దేవనకొండలోని శ్రీ జ్ఞానసుధా ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ సుధాకర్, హెచ్ఎం జ్ఞానేశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఆదర్శమైనదని, నేటి బాలలను రేపటి పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు ఎంతో శ్రమిస్తారన్నారు. ప్రతిఒక్క విద్యార్థి బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు.

# విలువలు కలిగిన విద్యార్థులతోనే నీతివంతమైన సమాజం

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 6, ప్రభాతవార్తః** రాజకీయ విలువలు అంతరించిపోతున్న నేటి సమయంలో నేటి యువత దామోదరం సంజీవయ్య స్ఫూర్తితో రాజకీయాల్లోకి రావాలని విలువలు కలిగిన విద్యార్థులతోనే నీతివంతమైన సమాజం ఏర్పడగలదని దామోదరం సంజీవయ్య జిల్లా సాధన సమితి గౌరవాధ్యక్షులు నక్కలమిట్ట శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం ప్రధాన కార్య దర్శి దాసరి రామశేషయ్య, కన్వీనర్ జేవి కృష్ణయ్య లతో కలిసి మాట్లాడుతూ 40 సంవత్సరాల కర్నూలు జిల్లా ప్రజల స్వప్నం దామోదరం



సంజీవయ్య జిల్లా ఏర్పాటు కాగలదన్న నమ్మకంతో జిల్లా ప్రజలను ఏవరిని కదలించిన దామోదరం పేరే. రాయలసీమ విశ్వవిద్యార్థుల సంపూర్ణమద్దతు సంజీవయ్యకే. భారతజాతీయ నాయకుడు ముగ్గురు ప్రధాన మంత్రుల మంత్రిమండలిలో కీలక మంత్రి బాధ్యతలు నిర్వహించిన అపార ప్రజ్ఞాశీలి వివక్షత తీవ్రంగా ఉన్నరోజుల్లోనే అగ్రవర్ణాల రాజకీయనాయకుల సరసన చేరి అగ్రగణ్యనేతగా కులం కంటే జ్ఞానమే గొప్ప అని నిరూపించిన మహానేత దామోదరం సంజీవయ్య అన్నారు. అలాంటి మహానేత పేరు కర్నూలు జిల్లాకు పెట్టాలని ప్రజలందరు ముక్తకంఠంతో కోరు తున్నారని దామోదరం సంజీవయ్య జిల్లాసాధన సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు నక్కమిట్ట శ్రీనివాసులు అన్నారు. ఉద్యమ కార్యక్రమంలో నాయకులు దామోదరం సంజీవయ్య, జిల్లాసాధన సమితి సలహాదారులు దామోదరం రాధకృష్ణ, నాయకులు నాగభూషణం, వర్మ అన్వార్ హుస్సేన్ భీమ్ అర్మీ నాయకుడు ఎస్ విజయభాస్కర్, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## నేడే చంద్రగ్రహణం

**– చంద్రగ్రహణం రోజున తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేసిన పూజారి కొండూరి ఆదినారాయణశర్మ**



**గడివేముల, సెప్టెంబరు6, ప్రభాతవార్త;** శ్రీ విశ్వావసు నామ సంవత్సర భాద్రపద శుక్ల పౌర్ణమి 07-09-2025 ఆదివారం పూర్వాభాద్ర నక్షత్రం 1వ పాదంలో సంపూర్ణ రాహుగ్రస్త చంద్రగ్రహణం భారతదేశమంతటా కనిపించనుందని గడివేముల గ్రామ ప్రధాన పూజారి కొండూరి ఆది నారాయణశర్మ శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ గ్రహణ స్పర్శ కాలం రాత్రి 9;56 ని.ల, గ్రహణ మధ్యకాలం రాత్రి 10;59 ని.ల, గ్రహణమోక్ష కాలం రాత్రి 01;26 ని.ల, గ్రహణ ఆద్యంతం కాలం (మొత్తం) 3;30 ని. అని తెలిపారు. శతభిష, పూర్వా భాద్ర నక్షత్రములలో సంభవించుట వలన శతభిష, పూర్వాభాద్ర నక్షత్ర జాతకులు కుంభరాశి వారు ఈ గ్రహణం చూడరాదన్నారు.

**– నిత్యభోజన ప్రత్యాబ్దికములు**

పౌర్ణమికి సంబంధించిన ఆబ్దికం మధ్యాహ్నం 1;30 గంటల్లోపు నిర్వర్తించాలన్నారు. రాత్రి బభజనం చేయరాదన,ఇ గర్భవతులు, బాలింతలు సాయంత్రం 6 గంటల నుంచి గృహం లోపల ఉండాలన్నారు. గ్రహణం అనంతరం మరుసటిరోజు యదావిధిగా శతభిషము, పూర్వాభాద్ర నక్షత్రం జాతకులు, కుంభరాశి వారు పాలు, బియ్యం, వెండి, నాగపడిగ, చంద్రబింబం దక్షిణ సహితముగా దానం చేసి గ్రహణ శాంతి హోమం చేసుకోవాలన్నారు.

## గణపురంలో వదినను హత్యచేసిన మరిది సుగాలి లోకనాయక్ అరెస్టు

**పగిడ్యాల, సెప్టంబరు 6, ప్రభాతవార్త :**



నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం ముచ్చుమర్రి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎన్.గణపురంలో గురువారం ఉదయం సుగాలి నాగమ్మను హత్యచేసిన అమె మరిది సుగాలి లోకనాయక్ ను శనివారం సాయంత్రం నందికొట్కూరు రూరల్ సిఐ టి. సుబ్రమణ్యం పగిడ్యాల మండలం తూర్పు ప్రాతకోటలోని కాటమయ్య స్వామి గుడి దగ్గర ముద్దాయిని అరెస్టు చేశారు. నేరసమయంలో ఉపయోగించిన ఇనుపరాడ్‌ను స్వాదీనం చేసుకుని ముద్దాయిని రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచిన్లు నందికొట్కూరు రూరల్ సిఐ టి.సుబ్రమణ్యం తెలిపారు. లోకనాయక్ వదిన సుగాలి నాగమ్మ కొన్నిరోజుల నుండి రైతుపల్లె కు చెందిన ఒక వ్యక్తితో అక్రమ సంబందము ఏర్పరుకుంది. ఊరిలో తమ కుటుంబానికి పరువుతీస్తుందనీ, తమ ప్రవర్తన మార్చుకోమని పలుమార్లు చెప్పారు. అయినా ప్రవర్తనలో ఏలాంటి మార్పురాకపోవడంతో గురువారం ఉదయం ఒక ఇనుపరాడ్‌తీసుకుని వదిన ఇంటి దగ్గరకుపోయి అమెతో వాగ్వివాదానికి దిగారు. అదిచూసిన చంద్రనాయక్ నివారించేలోపు లోక్‌నాయక్ మరిది ఇనుపరాడ్‌తో వదిన సుగాలి నాగమ్మ తలపై కొట్టడంతో రక్తగాయమై, ఇంటిముందరవున్న పైపులైన్‌పై బోర్లాపడి అక్కడి కక్కడే సుగాలి నాగమ్మ మృతి చెందింది. సుగాలి లోకనాయక్‌పై ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్‌లో చంద్రనాయక్ ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు సుగాలి లోక్‌నాయక్‌ను అరెస్టు చేసి నందికొట్కూరు కోర్టులో హాజరు పరిచినట్లు సిఐ టి.సుబ్రమణ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ శేషయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మనమిత్ర సేవలను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలి

**–ఎంపీడిఓ నూర్జహాన్**

**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్తః**



ప్రజల చేతిలో ప్రభుత్వం వంటి మన మిత్ర సేవలను ఉపయోగించుకోవాలని ఆళ్లగడ్డ ఎంపీడిఓ నూర్జహాన్ తెలిపారు. శనివారం కోటకందుకూరు సిబ్బందితో ఆమె ఇంటింటికి తిరిగి మనమిత్ర సేవలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆర్ కృష్ణాపురంలో పారిశుద్యాన్ని పరిశీలించి అంగన్వాడి కేంద్రాలను తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వాట్సాప్ నంబర్‌ను (9552300009) ప్రతిఒక్కరు మన మిత్ర పేరుతో సేవ్ చేసుకోవాలన్నారు. హాయ్ అని సందేశం పంపడడం ద్వారా మీకు కావాల్సిన సేవలు ఎంపిక చేసుకొని అన్నిప్రభుత్వ సేవలను వాట్సాప్ ద్వారానే పొందవచ్చన్నారు. వాట్సాప్ గవర్నన్స్ సేవలను ప్రతిఒక్కరు వినియోగించుకోవాలని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయితీ సెక్రెటరీ సుదర్శన్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొలిమిగుండ్లలో వీధిలైట్లు వెలగక అంధకారం

**కొలిమిగుండ్ల, సెప్టెంబర్ 6, ప్రభాతవార్తః**

కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని తేరు రథం నుంచి రాయలసీమ గ్రామీణ బ్యాంకు వరకు గతంలో రాంకో వారు వీధిలైట్లు నిర్మించి గ్రామపంచాయితీకి అప్పగించడం జరిగింది. గతవారం నుండి వీధిలైట్లు పడక మెయిన్‌రోడ్డు అంధకారంగా మారింది. వీటిని అధికారులు గానీ, గ్రామ సర్పంచ్ గానీ చొరవతీసుకొని వెంటనే వీధిలైట్లు వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలని కొలిమిగుండ్ల మండల కేంద్ర ప్రజలు కోరుతున్నారు.

## ప్రతి రైతుకు యూరియా అందిస్తాం -ఏఓ స్వాతి

**వెలుగోడు, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :**



మండలంలోని ప్రతి రైతుకు యూరియా అందించడానికి చర్యలు చేపట్టడం అయిందని ఏఓ స్వాతి పేర్కొన్నారు. శనివారం మండలంలోని రేగడ గూడూరు, మోతుకూరు, గుంతకందాల గ్రామాలలో వ్యవసాయశాఖ, రెవెన్యూ, పోలీసు శాఖ సమన్వయంతో రైతులకు యూరియా పంపిణీ చేయడం జరిగిందన్నారు. మండలంలోని మోతుకూరు గ్రామంలో ఏఓ స్వాతి, ఎస్సై సురేష్‌లు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం వెలుగోడులోని ధనలక్ష్మి, శ్రీ శ్రీనివాస, సాయి లక్ష్మి, విమల ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి అక్కడి నుండి రైతులకు యూరియాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఎరువుల దుకాణాలలో రైతుకు యూరియా కావాలంటే మరొక మందులు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తే, అలాగే అధిక ధరలకు విక్రయించినట్లు తమ దృష్టికి వస్తే ఎఫ్‌సీఓ 1985 చట్టం ప్రకారం అ దుకాణాల లైసెన్స్ రద్దు చేసి యాజమ్యానంపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఎలాంటి అందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి రైతు సేవా కేంద్రంలో యూరియా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులు సమన్వయం పాటించి పంపిణీ అధికారులకు సహకారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అయా గ్రామాల కార్యదర్శులు స్వాతి, హసన్,నాగేశ్వరరెడ్డి, వీఅర్వోలు శివుడు, సురేష్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి రాష్ట్ర మహిళా విభాగ జనరల్ సెక్రటరీగా శశికళ

**హోళగుంద, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :**



వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర మహిళా విభాగ జనరల్ సెక్రటరీగా పార్టీ అధిష్టానం మొలగవల్లి కురువ శశికళ కృష్ణమోహన్ ను నియమించిందని శశికళ కృష్ణమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆమె మాట్లాడుతూ తమపై పార్టీ అధిష్టానం నమ్మకంతో వైకాపా రాష్ట్ర మహిళా విభాగ జనరల్ సెక్రటరీగా ఎన్నుకున్నందుకు పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డికి, పార్టీ పెద్దలకు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కళ్యాణి, జిల్లా అధ్యక్షులు ఎస్వి మోహన్ రెడ్డి, ఎన్ వి విజయ మనోహరి దంపతులకు, ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే విరుపాక్షి, రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ సభ్యులకు వైకాపా ప్రజా ప్రతినిధులకు, ఎల్లప్పుడూ తన వెన్నంటే నడుస్తూ తనను ప్రోత్సహిస్తున్న నాయకులకు, కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తమపై ఎంతో నమ్మకంతో పార్టీ ఏపి రాష్ట్ర మహిళా జనరల్ సెక్రటరీగా ఎన్నుకోవడం, తనకు మరింత బాధ్యతను పెరిగిందని ఆమె అన్నారు. తమపై ఉంచిన బాధ్యతను నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి కార్యకర్తల శ్రేయస్సుకు, ప్రజల సంక్షేమానికి తాను మరింత బాధ్యతతో ముందుకు సాగుతానని ఆమె అన్నారు. అలాగే పార్టీని నమ్ముకున్న వారికి పార్టీలో గుర్తింపు ఎప్పటికీ ఉంటుందని, కార్యకర్తలు కూడా పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మార్లమడికి కృష్ణమోహన్, పాల్గొన్నారు.

## యూరియా కొరకు చింతించకండి

**ఉయ్యాలవాడ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్తః**



మండల పరిధిలోని ఉయ్యాలవాడ, తడమలదిన్నె మరియు సిద్దమల గ్రామాల్లో ఉన్న గ్రోమోర్ సెంటర్‌లలో 72 మెట్రిక్ టన్నులు యూరియా సరఫరా అయినట్లు ఉయ్యాలవాడ మండల తహశీలా ్దర్ సువర్ణదేవి తెలిపారు. ఆమె మాట్లాడుతూ గత వారం రోజుల నుండి యూరియా కొరత ఏర్పడి రైతులుపడుతున్న బాధలు చూసిన ఆళ్లగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పరిస్థితిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి మనస్సుతో యూరియా కొరత తీర్చడం జరిగిందని తహశీల్దార్ తెలిపారు. కూటమి ప్రభుత ్వంతో ప్రజలందరు సంతోషంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్దేశమని ఆమె తెలిపారు. ఏఎస్ఐలు ప్రతాప్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, హోంగార్డు బాష గ్రామ కృషి చేస్తానన్నారు కేజీ బాబురావుకు డైరెక్టర్ పదవి రావడం పట్ల గంగులపాడు గ్రామ ప్రజలు స్థానిక టిడిపి నాయకులు రాఘవేంద్ర స్వామి హనుమేష్ శివ ప్రసాద్ భాష సోమన్న ఉరుకుంద హర్షం వ్యక్తం చేశారు

## గ్రామాల్లో విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే సస్పెండ్ చేస్తాం

**చిప్పగిరి, సెప్టెంబర్ 6 , ప్రభాతవార్తః**



గ్రామాల్లో విధుల పట్ల అధికారులు నిర్లక్షయం చేస్తే సస్పెండ్ చేస్తామని, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ రంగనాథ బాబు, జిల్లా సిపిఓ భారతి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని నగరడోన గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో విధులు నిర్వర్తించే అధికారులు అందరూ కూడా తమ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించి, ప్రజలతో మంచి అధికారులు అనే విధంగా అంకితభావంతో విధులు నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి డాక్టర్ రఘునాథ్ బాబు, మరియు సి పి ఓ ,జి. భారతి అన్నారు. శనివారం ప్రభుత్వ ఆదేశాల మేరకు రామదుర్గం, నగరడోన, తిమ్మాపురం గ్రామాలలో పల్లెకు పోదాం కార్యక్రమమును ఎంపీడీవో అల్లా బకాష్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు జయరాం నాయక్, సిసింద్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. నగరడోన, రామదుర్గం గ్రామాలలో అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, నిర్మాణంలో ఉన్న గృహాలు, పశు వైద్యశాలలు, ఉపాధి హామీ పనులను తనిఖీ చేసి రికార్డులను, అంగన్వాడి కేంద్రాలలో స్టాక్ రికార్డులను పరిశీలించారు. అంతేకాకుండా నగరడోన గ్రామ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మెనూ ప్రకారం వంట చేశారో లేదో చూసి, వంటలు రుచిగా ఉన్నాయి లేదని భోజనం చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు.నగరడోన గ్రామంలో సాగునీటి సంఘం అధ్యక్షులు కిష్టప్ప, సర్పంచ్ మల్లమ్మ తమ గ్రామంలో విద్యార్థులకు కావలసిన అదనపు గదులు నిర్మించాలని విన్నవించారు. అదనపు గదులు నిర్మించుటకు నిధులను మంజూరు చేయాలని, నగరడోన లోని ఒకటో అంగన్వాడి కేంద్రమునకు కాంపౌండ్ వాల్ నిర్మించాలని అధికారులు దృష్టికి తెచ్చారు. రామదుర్గం సర్పంచ్ రోహిణి,డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు, ఎంఈఓ సావిత్రమ్మ,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మల్లికార్జున్ రెడ్డి, ఆస్పిరేషన్ బ్లాక్ అధికారి నరసింహులు, సీనియర్ అసిస్టెంట్ రామాంజనేయులు, రెవెన్యూ కార్యదర్శి మల్లికార్జున ఇంజనీరింగ్ అసిస్టెంట్ లక్ష్మి, వెలుగు సిసి శ్రీనివాసులు ఈరప్ప, నాగేంద్ర , అంజి, ప్రభుత్వ పాఠశాల అధికారులు, అంగన్వాడీ టీచర్లు,సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

## తెర్నెకల్‌లో పర్యటించిన స్పెషల్ ఆఫీసర్

**– గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా – స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ**

**దేవనకొండ, సెప్టెంబరు 6, ప్రభాతవార్త;**



మండలంలోని తెర్నెకల్ గ్రామంలో పల్లెకు పోదాం(పండగ) అనే కార్యక్రమంలో భాగంగా శనివారం స్పెసల్ ఆఫీసర్ జి.లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ జ్యోతి, తెర్నెకల్ సర్పంచ్‌మోగతాల్ అరుణ్కఉమార్, దేవనకొండ మండల ఎంపీపీ భర్త దాసరి లుముంబాలతో కలిసి పర్యటించారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ సెంటర్‌లు, ఎస్సీ బాలికల వసతిగృహం, తాగునీరు, పారిశుద్ధ్యం, గృహ నిర్మాణం, విలేజ హెల్త్ క్లీనిక్, గ్రామ సచివాలయాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో 1650 మంది విద్యార్థులు ఉన్నా, కిచెన్ షెడ్ లేదని, పాఠశాలకు ప్రత్యేకంగా ఒక ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని హెచ్‌ఎం స్పెషల్ ఆఫీసర్‌కు తెలియజేశారు. అంగన్‌వాడీ టీచర్లు సొంత భవనాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. చెత్త సంపద కేంద్రం వద్ద ఎలక్ట్రిసిటీ మరియు బోరు వేయించాలని,పారిశుద్ధ్య కార్మికులకు గత 8 నెలల నుంచి వేతనాలు రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నారని సర్పంచ్ యం.అరుణ్‌కుమార్ స్పెషల్ ఆఫీసర్‌కు తెలియజేశారు. గ్రామంలోని తెల్లవంకలోని డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలని విన్నవించారు. స్పందించిన స్పెషల్ ఆఫీసర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మురళి, పంచాయతీ కార్యదర్శి లసుమన్న, స్కూల్ చైర్మన్ వీరేష్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## చంద్రబాబుతోనే బ్రాహ్మణులు అభివృద్ధి సాధ్యం !

**: బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ బాబురావు**

**పెద్దకడబూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :**



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే బ్రాహ్మణులు అభివృద్ధి సాధ్యమవుతుందని బ్రాహ్మణ సంక్షేమానికి సీఎం పెద్దపీట వేస్తున్నారని బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ కేజీ బాబురావు అన్నారు. శనివారం అయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి ఇంచార్జ్ రాఘవేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి ,రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి తన పై నమ్మకం ఉంచి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి తనకు రావడానికి కృషిచేసినందు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనపై నమ్మకం ఉంచి సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరియు బిజెపి నాయకులు తనను బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించినందుకు వారికి రుణపడి ఉంటాన్నారు. పెద్దకడబూరు మండలం గంగులపాడు గ్రామానికి చెందిన నేను గత 30 సంవత్సరాలుగా టిడిపి పార్టీలో ఉంటూ పార్టీ గెలుపుకు కృషి చేస్తున్నారు మంత్రాలయం నియోజకవర్గం లీగల్ సెల్ అధ్యక్షులుగా పనిచేస్తూ మరియు మండలంలో పదవ క్లస్టర్ ఇన్చార్జిగా పార్టీ బలోపేతను కృషి చేయడం జరిగిందన్నారు తన సేవలను గుర్తించి తనకు పదవి రావడానికి సహకరించిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేయడం జరుగుతుందన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ వెల్ఫేర్ డైరెక్టర్ గా బ్రాహ్మణుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానన్నారు. కేజీ బాబురావుకు డైరెక్టర్ పదవి రావడం పట్ల గంగులపాడు గ్రామ ప్రజలు స్థానిక టిడిపి నాయకులు రాఘవేంద్ర స్వామి హనుమేష్ శివ ప్రసాద్ భాష సోమన్న ఉరుకుంద తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## గ్రామాల అభివృద్ధికే పల్లెకు పోదాం కార్యక్రమం

**తుగ్గలి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :**



గ్రామల అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అసిస్టెంట్ కమీషనర్ ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్ మండల ప్రత్యేక అధికారి సుధాకర్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని జొన్నగిరి, రాంపురం గ్రామాలలో ఎంపిడివవో విశ్వమోహన్, తహసిల్దార్ రవి, డిప్యూటి ఎంపిడివో శ్రీహరి, గ్రామ సర్పంచ్ ఓబులేషు కలిసి పల్లెకు పోదాం అనే వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లా పరిషత్ పాఠశాల, సచివాలయాలను తనిఖీ చేసి పాఠశాల, హాస్టల్ ఆవరణంలో పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. అలాగే గ్రామంలో దేశాయి తాండ సమస్యలపై ఆరా తీసి త్రాగునీటి శానిటేషన్ పనులపై అధికారులకు సలహాలు సూనలు చేశారు. సీజినల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, విధెఉల పట్ల నిర్లక్ష్యం వద్దని స్తానిక నాయకులను సమన్వయం చేసుకొని పోవాలని తెలిపారు. ఆర్ధభ్యూఎస్ ఏ.ఇ.నరేష్, ఏపివో హేమసుందర్, ఏపిఎం రాధాకృష్ణ,టిప వెంకప్ప, పశువైద్యాధికారి బాలకృష్ణ, హెచ్ఎం విజయలక్ష్మి, హాస్టల్ వార్డన్ రమేష్, వీఆర్వో స్వరూప్, పంచాయితీ కార్యదర్శిలు నారాయణస్వామి, శివ,నాగేంద్ర, పద్మావతి, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు సంఘాలకృష్ణ, హోటల్ మల్లి, లక్ష్మణ్‌స్వామి, కావలి అంజి, జైరాముడు పాల్గొన్నారు.

## యూరియా కొరతపై దృష్టి సారించాలి

**కొత్తపల్లె, సెప్టెంబర్ 6, ప్రభాతవార్తః**



మండలంలో రైతన్నలు ఎదుర్కొంటున్న యూరియా కొరతపై వ్యవసాయ అధికారులు దృష్టిసారించి యూరియా కొరతను అరికట్టాలని జడ్పీటిసి సోమల సుధాకర్‌రెడ్డి, ఎంపీటిసి బాలరాజు, స్రవంతిలు డిమాండ్ చేశారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఏవో అమిరున్నీసా బేగంకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ రైతులు ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసుకున్న మొక్కజొన్న, వరి పంటలకు సరైన సమయంలో యూరియా ఎంతో అవసరం అన్నారు. అలాంటి సమయంలో యూరియా రైతుల అవసరం మేరకు అధికారులు అందించలేకపోవడం ఎంతో బాధకరం అన్నారు. రైతుసేవా కేంద్రాల ద్వారా అరకొరగా పంపిణి చేసిన రైతులకు యూరియా కష్టాలు తీరలేదన్నారు. ఇదే అదునుగా చూసుకున్న ప్రైవేట్ ఎరువుల షాపుల నిర్వాహకులు యూరియా ఇతరు ఎరువులతో పాటు అవసరం లేని ఎరువులను రసాయనాలను అంటగడుతూ రైతులకు ఆర్థికభారాన్ని పెంచుతున్నారన్నారు. అటువంటి దుకాణాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. స ్పందించిన ఏవో త్వరలోనే రైతులకు యూరియా సరఫరా చేస్తామని, ప్రైవేట్ షాపులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్య క్రమంలో వైఎస్సా ర్‌సీపీ నాయకులు నారాయణరెడ్డి, రవీ ంద్రరెడ్డిలు ఉన్నారు.

## రైతుసేవా కేంద్రాలకు 179.55క్వింటాళ్ల యూరియా

**చాగలమర్రి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :**



రైతుసేవా కేంద్రాలకు 179.55 క్వింటాళ్ల యూరియాను సరఫరా చేసినట్లు మండల వ్యవసాయాధికారి రంగనేతాజీ తెలిపారు. శనివారం మండలంలోని చాగలమర్రి, మల్లివేముల, మద్దూరు, పెద్దవంగలి, చిన్నవంగలి, గొడిగనూరు, డి.వనిపెంట, ముత్యాలపాడు, శెట్టివీడు గ్రామాల రైతులకు యూరియా సరఫరా చేశారు. ఈ పంపిణీని తహశీల్దారు విజయకుమార్ పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు పాసుపుస్తకానికి రెండు చొప్పున కేటాయించామన్నారు. ప్రభుత్వం రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండ యూరియా అందిస్తుందని,రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ప్రభుత్వం రైతుల కొరకు త్వరలో యూరియాను తెప్పించి అందుబాటులో ఉంచుతుందన్నారు. రైతులు తాము సాగుచేసిన పంటను తప్పక నమోదు చేసుకోవాలన్నారు. ఈ పంట నమోదు ఆధారంగా మాత్రమే భవిష్యత్తులో ఎరువులు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. యూరియా కేంద్రాల వద్ద ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండ ఎస్ఐ సురేష్ గట్టి పోలీసుబందోబస్తు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, విఆర్ఏలు, వ్యవసాయసిబ్బంది పాల్గొన్నారు.

## మనస్విని ఉపయోగించుకోండి

**చాగలమర్రి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :**



ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రతిష్టాత్మకగా నిర్వహిస్తున్న మనస్విని కార్యక్రమం మహిళలకు ఎంతో ఉపయోగకరమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుశీల తెలిపారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్లో మనస్విని కార్యక్రమాన్ని ఎస్ఐ సురేష్,సుశీలలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సుశీల మాట్లాడుతూ ముందస్తు వివాహం, బాల్యవివాహాలు, భార్యాభర్తల సమస్యలపరిష్కారానికి ప్రతి శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగ ాపోలీస్‌స్టేషన్‌లోనే భార్యాభర్తలకు సంబంధించిన సమస్యలపై కౌన్సెలింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రతి శనివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంటవరకు పోలీస్‌స్టేషన్లో కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు హసీనా, జిఎంఎస్‌కె. ప్రసన్న, హోంగార్డులు, ఆశలు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చేతుల మీదుగా.. బెస్ట్‌టీచర్ అవార్డు అందుకున్న డా.బి అనుషా

**కర్నూలు విద ్య, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త ః**



రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత ్సవం సందర్భంగా ప్రకటించే బెస్ట్ టీచర్ అవార్డు క్లస్టర్ విశ్వవిద్యాలయ సిల్వర్ జూబ్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కెమెస్ట్రీ విభాగం అధ్యాపకురాలు డా.బి అనుష ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఉత్తమ అధ్యా పకురాలి అవార్డును డాక్టర్ బి అనుష అందు కున్నారు. ఈమె 2011 డిగ్రీ లెక్చరర్‌గా ఎంపికయ్యారు. మొదటి ఎన్‌పిఎస్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఉమెన్స్ చిత్తూరులో తన కేరియర్‌ను ప్రారంభించారు. 2015 వరకు పనిచేసి అక్కడి నుండి కెవిఆర్ డిగ్రీ కళాశాలలో 2021 వరకు పనిచేశారు. ప్రస్తుతం సిల్వర్ డిగ్రీ కళాశాలలో పనిస్తున్నారు. డా. బి అనుషా బెస్ట్ టీచర్ అవార్డు అందుకున సందర ్భంగా క్లస్టర్ యూనివర్శిటి వీసీ ఆచార్య వి వెంకట బసవరావు, రిజిస్ట్రార్ డాక్టర్ జి శ్రీనివాస్ సిల్వర్ జూబ్లి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బిఆర్ ప్రసాద్‌రెడ్డి, క్లస్టర్‌యూనివర్శిటి కంట్రోల్ అఫ్ ఎగ్జామినేషన్స్ డీన్ డా.నాగరాజు శెట్టి, కెవి సుబ్బారెడ్డి కెమిస్ట్రి అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## మండలానికి 71.82 టన్నుల యూరియా రాక


**నందికొట్కూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :**



నందికొట్కూరు మండలానికి 71.82 మెట్రిక్ టన్నుల యూరియా శనివారం వచ్చిందని రైతులకు అందజేయడం జరుగుతుందని వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం.గిరీష్ తెలిపారు. గ్రామాల వారిగా దామగట్ల గ్రామానికి 11.97, వడ్డెమానుగ్రామానికి 11.97, మల్యాల గ్రామానికి 11.97, 10.బొల్లవరం గ్రామానికి 11.97, బిజినవేముల గ్రామానికి 11.97, కొణిదేల గ్రామానికి 11.97 మెట్రిక్ టన్నులు పంపిణి చేయడం జరిగిందని ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఏవో పి.శేక్షావలి, తహాసిల్దార్ బి.శ్రీనువాసులు,రైతు సేవా కేంద్రాల సిబ్బంది,వీఆర్వోలు పాల్గొన్నారు.

## ఆధార్ కేంద్రం మార్పు

**రుద్రవరం, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :**



మండలకేంద్రమైన రుద్రవరంలోని ఆధార్‌సెంటర్‌ను గ్రామసచివాలయం 1నుంచి రుద్రవరం 3 గ్రామ సచివాలయానికి మార్పుచేసినట్లు ఎంపిడిఓ భాగ్యలక్ష్మి తెలిపారు. ఆమె శనివారం మార్పుచేసిన ఆధార్‌సెంటరును పరిశీలించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ కోరుతున్నారు.

## అన్నదమ్ముల మధ్య పొలం తగాదా

**: కేసు నమోదు చేసిన చిప్పగిరి పోసులు**

**చిప్పగిరి ,సెప్టెంబర్ 6 ,ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని రామదుర్గం గ్రామానికి చెందిన ఇద్దరు అన్నదమ్ముల మధ్య భూతగాదా వల్ల గొడవ జరిగినట్లు ఎస్ఐ ఏపీ శ్రీనివాసులు తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ఏపీ శ్రీనివాసులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామదుర్గం గ్రామానికి చెందిన వేణుగోపాల్ రెడ్డి, గుర్నాథ్ రెడ్డి అనే ఇద్దరు అన్న దమ్ముల మధ్య గ్రామ శివారులో ఉన్న పొలం విషయంలో తగాదాలు ఉన్నాయని, వేణుగోపాల్ రెడ్డి తన పొలంలో వేసిన సద్ద పంటను గుర్నాథ్ రెడ్డి, మాచనూరు సోమన్న,బోయరామడులతో కలిసి పొలానికి వేసిన కంచెను తొలగించి గత నెల 25వ తేదీ పంటను దున్నేశారని తెలిపారు. అంతేకాకుండా ఆగస్టు 28వ తేదీ రాత్రి 9 గంటల సమయంలో గుర్నాథ్ రెడ్డి మరియు అతని అనుచరులు సోమన్న రాముడులతో పాటు మరో ఐదు మందితో కలిసి పొలం వద్ద కట్టెలతో,చేతులతో, కాళ్లతో, కొట్టి బెదిరించారని వేణుగోపాల్ రెడ్డి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వాట్సాప్ గవర్నెన్స్‌పై సిబ్బందికి అవగాహన

**రుద్రవరం, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :**



మండలంలోని ఎర్రగుడిదిన్నె, చిలుకలూరు, రుద్రవరం2, రుద్రవరం 3 గ్రామసచివాలయాలను శనివారం ఎంపిడిఓ భాగ్యలక్ష్మి తనిఖీ చేశారు. ఇందులో భాగంగా సిబ్బంది బయోమెట్రిక్‌ను తనిఖీ చేశారు. వాట్సాప్ గవర్నెన్స్ పై సిబ్బందికి సలహాలు, సూచనలందించారు. పారిశుద్యాన్ని, ఎస్‌డబ్ల్యుపిసిలను తనిఖీ చేసి పలు సూచనలు అందజేశారు.

# యూరియా సరఫరాపై ఆందోళన వద్దు : మంత్రి బిసి భరోసా

: రెండురోజుల్లో 5,200 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా
: రాబోయే వారంలో రానున్న మరో 4,100 మెట్రిక్‌టన్నుల యూరియా
: బ్లాక్‌మార్కెట్, కృత్తిమకొరత లేకుండ పకడ్బందీ ఏర్పాట్లు



**కోవెలకుంట్ల, సెప్టెంబరు 6, ప్రభాతవార్త**

నంద్యాల జిల్లా వ్యాప్తంగా రైతులు యూరియా సరఫరాపై ఆందోళన చెందవలసిన అసవరం లేదని రాష్ట్రరోడ్లు, భవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖమంత్రి బిసి.జనార్దనరెడ్డి భరోసా ఇచ్చారు. రైతులకు యూరియా సరఫరాపై ఆయన శనివారం ఉన్నతాధికారులతో సమీక్షించారు. యూరియా సరఫరాపై క్షేత్రస్థాయిలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండ తగిన ఏర్పాట్లు చేసుకోవాలని వ్యవసాయశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆధ్వర్యంలో తాజాగా 5,200 మెట్రిక్ టన్నుల యూరియాను జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోని రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ చేశారన్నారు. రైతులకు అవసరమైన మేరకు యరియా అందు బాటులో ఉందని తెలిపారు. అదే సమయంలో వారం రోజుల్లో 4,100 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రాబోతుందన్నారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని మంత్రి భరోసా ఇచ్చారు. ప్రతిపక్షాలు చేస్తునన్న దుష్ప్రచారంతో రైతుల్లో క్షేత్రస్థాయిలో తీవ్ర ఆందోళన నెలకొందన్నారు. వ్యవసాయశాఖ అదికారులు మరింత సమర్థవంతంగా యూరియా సరఫరా చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో యూరియాకు సంబంధించి బ్లాక్ మార్కెట్‌కు ఆస్కారం లేకుండ తగిన చర్యలు చేపట్టాలన్నారు. కృత్తిమ కొరత సృష్టించే వారిపై కఠినచర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. రైతులు సైతం అవసరమైన మేరకే యూరియాను కొనుగోలు చేయాలని, అవసరానికి మించి కొనుగోలు చేస్తే అది అంతిమంగా కృత్తిమకొరతకు దారితీ యడంతో మిగిలిన రైతులు ఇబ్బందిపడే పరిస్థితులు తలెత్తుతాయన్నారు. రాష్ట్రప్రభుత్వం కూడ రైతులకు అవసరమైన మేరకు యూరియాను అందించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తుందన్నారు. జిల్లా స్థాయిలో కూడ రాబోయే రోజుల్లో రైతులకు ఎంతమేరకు యూరియా అవసరమనే విషయంలో నిర్దిష్టప్రణాళికతో తగిన ఏర్పాట్లు చేసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. అదే సమయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకువెళ్లి జిల్లాలో రైతులకు ఇబ్బందులు లేకుండ తగిన మొత్తంలో యూరియాను సరఫరా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. గత రెండు రోజులుగా యూరియా సరఫరా పెరగడంతో జిల్లా వ్యాప్తంగా రైతులు సైతం ఆనందం వ్యక్తం చేస్తున్నారని మంత్రి బిసి. జనార్దనరెడ్డి తెలిపారు.

# జిల్లా స్థాయి మారథాన్ 5 కి. మీ పరుగుపందెం

**: ఇన్చార్జి డిఎంయు ఎల్ భాస్కర్**

**కర్నూల్ హాస్పిటల్ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:**




జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఎయిడ్స్ నియంత్రణ నివారణా విభాగం జిల్లా క్రీడా శాఖా సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మారథాన్ 5 కి. మీ పరుగు పోటీలను ఇంచార్జ్ జిల్లా వైద్యా ఆరోగ్య శాఖా అధికారి డాక్టర్ యల్. భాస్కర్ ప్రారంభించారు. ఈ పరుగు పోటీలు కోల్స్ కళాశాల నుండి పార్కు రోడ్, రాజ్ విహార్ , కర్నూలు వైద్యా కళాశాల , సీ క్యాంప్ మీదుగా నంద్యాల చేక్ పోస్టు వరకు నిర్వహించారు. జిల్లాలోని వివిధ కళాశాల నుండి 58 విద్యార్థినిలు , 55 విద్యార్థులు మరియు 5 ట్రాన్స్ జండర్లు మొత్తం 118 మంది పాల్గొన్నారు. అలాగే జిల్లా క్రిడా శాఖా అధికారి భూపతి రావు మరియు క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ అలీ హైదర్ మాట్లాడుతూ యువత అవగాహన కోసమూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని , యువతలో హెచ్.ఐ. వి డ్రగ్స్ పట్ల అవగాహన కలిగించేందుకు ఉద్దేశించిన యూత్ ఫెస్ట్ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి మారథాన్ 5 కి. మీ పరుగు పోటీలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ పోటీలల్లో గెలుపొందిన వారు పురుషులు విభాగములో మోదటి విజేత బహుమతి టి. నాగా శ్రీనివాసులు రూ. 10,000/ సి. హరి కృష్ణ రేండవ స్థానములో ఉండీ బహుమతి రూ.7,000/ మహిళా విభాగములో మోదటి విజేత మద్దూరు రేణుకా బహుమతి రూ. 10,000/ , సి. దేవి రేండవ స్థానములో ఉంది బహుమతి రూ.7,000/ మరియు ట్రాన్స్ జండర్లు విభాగములో మోదటి విజేత జి. లీలా ప్రసాద్ బహుమతి రూ.10,000/ రక్షిత రేండవ స్థానములో ఉండీ బహుమతి రూ.7,000/ విజేతలకు ప్రశంశా పాత్రలు, మేమేంటోలు ఇంచార్జ్ డీ. యమ్. హేచ్. ఓ డాక్టర్ భాస్కర్ మరియు భూపతి రావు జిల్లా క్రీడా శాఖా అధికారులు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యా క్రమములో వైద్యా ఆరోగ్య శాఖా సిబ్బంది, ఎ. పి సాక్స్ ప్రోగ్రామ్ గణాంక అధికారి దేవి శంకర్ గౌడ, సిబ్బంది, జిల్లా క్రీడా శాఖా కోచ్ లు, వివిధ కళాశాలల అద్యపకులు, స్వచంద సమస్థల సిబ్బంది తదితరులు పాల్గోన్నారు

## ఉల్లిగడ్డలు మార్కెట్ యార్డ్ నందు బహిరంగ వేల ప్రకటన

**కర్నూలు అర్బన్ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

కర్నూలు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మార్క్ ఫెడ్ ద్వారా రైతుల నుండి కొనుగోలు చేసిన 1000 టన్నుల ఉల్లిగడ్డలు కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ గోదాము నందు నిలువ చేసి ఉన్నది. కావున 07.09.2025 ఉదయము 11 గంటలకు నిలువ ఉంచిన ఉల్లిగడ్డలను బహిరంగ వేలము వేయుటకు ప్రభుత్వం నిర్ణయించినది. కనుక హోటల్ యాజమాన్యం, వ్యాపారస్తులు మరియు ఇతరులు ఎవరైనను బహిరంగవేలంలో నేరుగా పాల్గొనవచ్చుననీ ,మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్, కర్నూల్. వారు తెలియజేశారు

## బెల్ట్ షాపులపై దాడి



**కర్నూల్ హాస్పిటల్ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్, కర్నూలు ఆదేశాల మేరకు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీ కే.చంద్రహాస్ సిబ్బంది మరియు దిగినీ డిటిఎఫ్ ఇన్స్పెక్టర్ శ్రీ కే.రాజేంద్ర ప్రసాద్ వారి సిబ్బంది తో కలిసి కర్నూలు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధి లోని బెల్ట్ షాప్లు నిర్వాయిస్తున్న స్థావరాల పైన దాడులు జరిపి మొత్తం 45 మద్యం బాటిల్లు సీజ్ చేయబడింది. దిగువపాడు గ్రామమునకు చెందిన రెడ్డిపోగు ప్రసాద్ వద్ద 15 పి ఎల్ మద్యం బాటిల్లు, కేతవరం గ్రామమునకు చెందిన కురువ మధుబాబు వద్ద 12 డి పి ఎల్ మద్యం బాటిల్లు, లక్ష్మీపురం గ్రామమునకు చెందిన శేఖర్ వద్ద 10 మద్యం బాటిల్లు మరియు బోయ రామ గిడ్డయ్య వద్ద 08 మద్యం బాటిల్లు స్వాదీనము చేసుకొని సదరు నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, కేసును నమోదు చేసినట్టు కర్నూల్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీ కే.చంద్రహాస్ తెలిపారు. ఈ దాడులలో కర్నూల్ స్టేషన్ సబ్ఇన్స్పెక్టర్లు కే.నవీన్ బాబు, రెహన బెగమ్, డిటిఎఫ్ సబ్ఇన్స్పెక్టర్ ఇంద్ర కిరణ్ తేజ మరియు సిబ్బంది ఈరన్న, చంద్రపాల్, సుధర్శన రాజు మరియు రామలింగయ్య పాల్గొన్నారు అని తెలిపినారు.

## అప్పుల బాధతో.. రైతు ఆత్మహత్య

**– ఉరి వేసుకొని తనువు చాలించిన రైతు..**

**వెల్దుర్తి, సెప్టెంబర్6, ప్రభాతవార్త :**



మండలంలోని ఎస్.పేరేముల గ్రామానికి చెందిన రైతు ముంత మద్దిలేటి(50)అప్పుల బాధతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబసభ్యుల వివరాల మేరకు రైతు మద్దిలేటి తన భార్య లలితమ్మ పేరున ఉన్న 2 ఎకరాల భూమితో పాటు మరో6 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.ఇతనికి ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నాడు.గత సంవత్సరం పత్తి,ఆముదాలు సాగుచేయగా దిగుబడి రాక,గిట్టుబాటు ధర లేకపోడంతో అప్పులు భారమయ్యింది.దీంతో గత 4 నెలల కిందట పురుగులమందు త్రాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు.అయితే కుటుంబసభ్యులు గమనించి అతనిని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు అందించిన వైద్యసేవలతో బతికి బయటపడ్డాడు.అయితే ఈ సంవత్సరం సైతం పంటదిగుబడులు రాక,పంటసాగుకై చేసిన అప్పులు దాదాపు రూ.6లక్షలకుపైగా పెరిగిపోయాయి.దీంతో తీవ్ర ఆవేదనకు లోపై అప్పులవారి ఒత్తిడి పెరగడంతో శుక్రవారం రాత్రి ఇంట్లో ఉన్న దూలంకు ఉరి వేసుకొని రైతు ముంత మద్దిలేటి మరణించాడు. ఉదయాన్నే లేచి చూసిన కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు.మృతుని భార్య ఫిర్యాదు మేరకు వెల్దుర్తి ఎస్సై జి.అశోక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్,వైకాపా మండల ఉపాధ్యక్షులు రాధాక్రిష్ణారెడ్డి మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు తెలిపారు.

## ఉరుసు పోస్టరును విడుదల చేసిన ఎంఎల్ఏ విరుపాక్షి

**ఆలూరు రూరల్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త**

ఎల్లార్తి హజరత్ షేక్‌షావలి సాహెబ్ హజరత్ షాషావలిసాహెబ్ 363వ ఉరుసును పురస్కరించుకుని శనివారం ఆలూరు రోడ్లు భవనాల అతిథిగృహంలో ఉరుసు పోస్టరును ఆలూరు ఎంఎల్ఏ బుసినే విరుపాక్షి విడుదల చేశారు. ఈనెల 18న గంధం, 19న ఉరుసు, 20న జియారత్ జరుగనుంది. ఈ సందర్భంగా విరుపాక్షి మాట్లాడుతూ ఎల్లార్తి ఉరుసునకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలని వక్ఫ్‌బోర్డు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె.గిరి, కన్వీనర్ మల్లికార్జున, కో కన్వీనర్ వీరేష్, ఎస్‌సి సెల్ తాలుకా అధ్యక్షులు వీరేంద్ర, నాగేంద్ర, రాజశేఖర్, రాజు, సాయి, తదితరులు పాల్గొన్నారు.



# మద్యం దుఖాణం దగ్గర యువకుని దారుణ హత్య

**కోడుమూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :**





కోడుమూరు పట్టణ శివారులో ఉన్న మద్యం షాపు దగ్గర శనివారం సాయంత్రం వెంకటగిరి గ్రామానికి చెందిన బోయ గిరి (26) అనే యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. గ్రామస్థుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. హతుడు బోయ గిరి కర్నూలులో జెసిపికి డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతనితో పాటు ఇదే గ్రామానికి చెందిన స్నేహితుడైన పింజరి మౌలాలి కూడా పనిచేస్తున్నారు. అయితే వారిద్దరు కర్నూలులోనే రూమ్ తీసుకొని ఉంటున్నారు. అయితే ఆదివారం గ్రామంలో జరిగే మాలపున్నం పండుగ కోసం వారిద్దరు స్వంత ఊరైన వెంకటగిరికి బయల్దేరి వచ్చారు. అయితే వారికున్న స్నేహంతో వారిద్దరు ఊరికి వెళ్లకుండా కోడుమూరులో మద్యం తాగి ఊరికి వెళ్దామనుకున్నారేమో అందుకే ఇక్కడున్న మద్యం దుఖాణంలో మద్యం సేవిచారు. అయితే వారిద్దరి మధ్య ఇటీవల పలుమారులు గొడవలు పడేవారు. ఆ గొడవల కారణంగానే బోయ గిరిని హత్యకు దారి తీసి ఉంటుందని గ్రామస్థులు తెలుపుతున్నారు. అందుకే పింజరి మౌలాలితో పాటు సోదరుడు పింజరి హుస్సేనులు పథకం ప్రకారం గిరిని కోడుమూరుకు తీసుకొచ్చి ఇక్కడ మద్యం తాపి గిరి గొంతు కోసి దారుణ హత్యకు పాల్పడి అక్కడి నుంచి ఉడాయించారు. ఈ విషయం తెలియగానే కోడుమూరు పోలీసులు హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం హత్యకు గల కారణాలపై పూర్తి సమాచారాలను పోలీసు వర్గాలు వెల్లడించాల్సి ఉంది. ఈ మేరకు కేసునమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు. ఆ తరువాత శవాన్ని పోస్టుమార్టం నిమ్మత్తం కోడుమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

**గోడవలతోనే నా తమ్ముని హత్య చేశారు. :** హతుడు బోయ గిరిని గోడవల కారణంగానే నా తమ్ముని గ్రామానికి చెందిన పింజరి మౌలాలి,అన్న హుస్సేనులు చంపారని హతుని సోదరుడు బోయ మధు మిడియాకు వివరించాడు. తమకు తల్లీదండ్రులు చిన్న తనంలోనే మృతి చెందారని, హతుడు గిరి,తాను కలిసి అత్త మద్దమ్మ దగ్గర ఉంటున్నామన్నారు. ఆదివారం గ్రామంలో జరిగే పండుగ కోసం వస్తున్న విషయాన్ని గమనించే ఈ హత్యకు పాల్పడ్డారని ఆరోపించాడు. ఏది ఎమైన గ్రామంలో ఈ హత్య సంచనలం రేపింది. స్నేహితులుగా ఉండి ఈ హత్యకు దారితీయడంపై వారిద్దరి మద్య ఎలాంటి పరిస్థితులకు దారి తీసాయో అన్న విషయాలు తెరపైకి రావాల్సి ఉంది.

# తీరనున్న యూరియా కష్టాలు..!

**సబ్ డివిజన్‌కు 668.36(30వేలబస్తాలు) మెట్రిక్‌టన్నుల యూరియా మంజూరు : ఎడిఎ సుదాకరు**

**కోవెలకుంట్ల, సెప్టెంబరు 6,ప్రభాతవార్త**



కోవెలకుంట్ల వ్యవసాయ సబ్ డివిజన్‌కుయూరియా కష్టాలు కొంత వరకు తీరనున్నట్లుప్రస్తుతానికి 668.36మెట్రిక్ టన్నులు యూరియా (30వేల బస్తాలు) అలాట్ చేశారని ఎడిఎ సుదాకరు చెప్పారు శనివారము అమన విలేకర్లతో మాట్లాడుతూ కోవెలకుంట్ల వ్యవసాయ సబ్ డివిజన్ గతంలోని కొన్ని గ్రామాలకు యూరియా అలాట్ చేశామని తిరిగి రెండవ మారు అన్ని మండలాలకు గతంలో అలాట్ కాని గ్రామాలకు అలాగే వరి సాగు చేసిన రైతులకు నేడు యూరియా అలాట్ చేశారని ఎడిఎ సుదాకరు చెప్పారు. అందులో బాగంగ కోవెలకుంట్ల మండలానికి 95.76 మెట్రిక్(43.9బస్తాలు) టన్నులు అలాట్ అయిందన్నారు. దీనిని మండలంలోని భీమునిపాడు కు 23.94మెట్రిక్ టన్నులు, అలాగే మండల కేంద్రమైన కోవెలకుంట్లకు 11.97 మెట్రిక్ టన్నులు సౌదరదిన్నెకు 23.94మెట్రిక్‌టన్నులు బిజినవేములకు 11.97మెట్రికఖ టన్నులు అలాట్ చేశారన్నారు. అలాగే దొర్నిపాడు మండలానికి 43.92మెట్రిక్ టన్నులకు (1976(బస్తాలు) గాను గుండపాపలకు 11.97మెట్రిక్‌టన్నులు, బుర్రారెడ్డిపల్లెకు 19.98 మెట్రిక్ టన్నులు, డబ్బుకొత్తపల్లెకు 11.97 మెట్రిక్ టన్నులు అలాట్ చేశామన్నారు. అలాగే కొలిమి గుండ్ల మండలానికి 83.79 మెట్రిక్ టన్నులకు గాను పెట్నికోటకు11.97మెట్రిక్‌టన్నులు, నందిపాడుకు 23.94మెట్రిక్ టన్నులు, తోళ్లమడుగుకు 23.94మెట్రిక్ టన్నులు, బి.ఉప్పలూరుకు 23.94 మెట్రిక్ టన్నులు యూరియా అలాట్ చేశామన్నారు. అవుకు మండలానికి మొత్తం 239.4మెట్రిక్ టన్నులకు (10773వేల బస్తాలు) గాను కొండమ నాయునిపల్లెకు 23.94మెట్రిక్ టన్నులు, సింగన పల్లెకు 23.94, అవుకుకు 23.94, రామాపురముకు 11.97, చనుగొండ్లకు 23.97, అన్నవరముకు 23.97, మెట్టుపల్లెకు 23.97, సంగపట్నకు 11.97, చెన్నంపల్లెకు 23.94, సుంకేసలకు 23.94, కునుకుంట్లకు 23.94 మెట్రిక్ టన్నులు అలాట్ చేశామన్నారు. సంజామల మండలానికి143.64 మెట్రిక్ టన్నులకు(6463వేల బస్తాలు) గాను అకుమల్లకు 23.94మెట్రిక్ టన్నులు(, కమలపురికి 23.94(6463వేల బస్తాలు), పేరుసోమలకు 23.94ముదిగేడుకు 11.97కానాలకు 23.94మెట్రిక్ టన్నులు, అల్వకొండకు 11.97, నొస్సంకు 23.97 మెట్రిక్ టన్నులు యూరియా అలాట్‌అయిందిన ఎడిఎ చెప్పారు. ఇక ఉయ్యాలవాడ మండలానికి 2693 వేలబస్తాలు యూరియా కు గాను అలూరుకు 23.94మెట్రిక్ టన్నులు, తుడుములదిన్నెకు 11.97, సుద్దమల్లకు 23.94మెట్రిక్ టన్నులు యూరియాను అలాట్‌చేశామని ఎడిఎ సుదాకరు చెప్పారు మరింత యూరియా కూడా మన సబ్ డివిజన్‌అలాట్ అవుతుందని రైతులు ఎవరు అదౌర్యపడాల్సిన అవసరము లేదని స్పష్టము చేశారు.

# రైతు సమస్యలపై.. వైసీపీ పోరుబాట

- కూటమి ప్రభుత్వంలో రైతుల పరిస్థితి అగమ్యగోచరం
- అన్నదాత పోస్టర్‌లను అవిష్కరించిన వైసీపీ నాయకులు
- 9న డోన్ ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం



**బనగానపల్లె, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అదేశాల మేరకు రైతు సమస్యలపై, యూరియా కొరతపై ఈనెల 9న డోన్ ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేయడం జరుగుతుందని అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి తెలిపారు. శనివారం నియోజకవర్గ కేంద్రం అయిన బనగానపల్లె పట్టణ వైసీపీ కార్యాలయంలో అన్నదాత పోరుకు సంబంధించిన పోస్టర్‌లను స్థానిక వైసీపీ నాయకులు అవిస్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వైసీపీ నాయకులు జిల్లా వైసీపీ ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, రాష్ట్ర వైసీపీ మైనార్టీ విభాగం కార్యదర్శి అక్తర్ జాయిద్ వుశేన్, వైసీపీ రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి అంబటి రవికుమార్‌రెడ్డి, జిల్లా వైసీపీ కార్యదర్శి అబ్దుల్ ఫైజ్, గ్రామపంచాయితీ 3వ వార్డు మెంబర్ కుమ్మరి సురేష్, వెంకటేశ్వర్లు (దేవుడు) రహిమాన్, అవుకు కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, వైసీపీ నాయకులు కలిసి అన్నదాత పోరు పోస్టర్‌లను అవిష్కరించారు. రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కార్యదరి ్శ అక్తర్ జాయిద్ వుశేన్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులను, ఎరువులను సకాలంలో అందించారని అయితే ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం రైతులను నానా ఇబ్బందులు పెడుతూ ఎరువులు దొరకని పరిస్థితి తెచ్చిందన్నారు. ప్రస్తుతం రైతులు ఇబ్బందిపడుతున్నారని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు వ్యాఖ్యాలను ఖండించారు. యూరియా బస్తా రూ.300 నుండి రూ.600 వరకు బ్లాక్‌లో అమ్ముతున్నారని రైతే దేశానికి వెన్నముక అనే గొప్పగా చెప్పుకునే రైతుల పరిస్థితి నేడు అధ్వాన్నంగా తయారైందన్నారు. ఈనెల 9న డోన్ ఆర్డీఓ కార్యాలయం వద్ద జరిగే కార ్యక్రమానికి బనగానపల్లె నియోజక వర్గంలోని వైసీపీ శ్రేణులు, కార్యకర్తలు ప్రజలు, రైతులు పెద్దసంఖ్యలో హాజరయి కార్యక్రమాని ్న విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# పంటలు ఆశాజనకం... నాశనం చేస్తున్న పందులు

**– పంటలు వేయాలంటేనే భయపడుతున్న రైతులు**
**– రైతుల గోడు పట్టని అధికారులు**

**గడివేముల, సెప్టెంబరు6, ప్రభాతవార్త;**

పంటలు పండితేనే తమ బతుకులు బాగుపడతాయని ఆశతో ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని పంటలు పండించుకునే రైతులు పంట చేతికి వచ్చే సమయంలో పందుల వల్ల పంటలు నాశనమవుతున్నాయి. రైతులకు ఎంతో పెట్టుబడి పెడితే కానీ పంట చేతికొచ్చే పరిస్థితులు లేవు. ఇలా పందులతో, కోతులతో పంటలను తీవ్రంగా నష్టపోతున్నారు. మండలకేంద్రమైన గడివేములలోని ప్రభుత్వ కార్యాలయం చుట్టుపక్కన ఉన్న పొలాల్లో పందులు గుంపులు గుంపులుగా వచ్చి పంటలను నాశనం చేస్తున్నాయన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా రైతులు ఇబ్బంది పడుతూనే ఉన్నారు. రైతులు అధికారులకు విన్నవించుకున్నా ఎటువంటి చర్యలు లేవన్నారు. పందుల నిర్వాహకులకు పందులను వదలకుండా చూడాలని హెచ్చరిస్తే రైతుల ఇళ్లపైకి వెళ్లి దాడులు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. షేక్‌చాంద్‌బాషా అనే రైతుకు సొంత పొలం లేదు, ఎనిమిది ఎకరాల్లో కౌలుకు తీసుకుని మొక్కజొన్న సాగు చేశాడు. మొక్కజొన్న పొలంలో రాత్రి, పగలు అనే తేడా లేకుండా పందులు పొలంలోకి చేరి పంటను తీవ్రంగా నష్టం చేశాయి. పంట కౌలుకు రూ.1,60,000, ఎకరాకు పెట్టుబడి రూ.50 వేలు పెట్టి మొక్కజొన్న పంటను సాగుచేస్తే పందుల వల్ల నష్టం జరిగి పెట్టుబడి కూడా రాలేని పరిస్థితి నెలకొందని వాపోయాడు.

**– పట్టింపు లేదు..పరిహారం రాదు :**

పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టింపు లేదు, పరిహారం రాదని రైతులు ఆవేదన చెందుతున్నారు. రైతుల సమస్యను పట్టించుకునే నాథుడే కరువయ్యాడని వాపోతున్నారు.

**– పంటలు వేయాలంటేనే భయపడుతున్న రైతులు**

ప్రభుత్వ కార్యాలయాల చుట్టుపక్కన ఉన్న పొలాల్లో మొక్కజొన్న పంటలే గాకుండా ఇతర పంటలు వేయాలన్నా రైతులు భయపడుతున్నారు. కొద్దిగా వాన పడితే చాలు ఏ పంట వేసినా పందులు గుంపులు చేరి వేసిన మొలకలను వేర్లతో సహా పెకిలిస్తున్నాయి. అధికారులు ఇప్పటికైనా దృష్టి సారించి పందుల నుంచి పంటలను రక్షించాలని రైతులు కోరుతున్నారు.



## ఉపాధి హామీ పథకంలో భారీ అవినీతి అక్రమాలు

**: 1, లక్ష 93 వేల, 484 రికవరికి ఆదేశం**
**: అడిషనల్ పిడి మాధవి లత వెల్లడి**



**చిప్పగిరి, సెప్టెంబర్, 06, ప్రభాతవార్త :**

మండలంలోని 13 గ్రామపంచాయతీలలో జరిగిన ఉపాధి పనుల్లో అవకతవకల్లో భాగంగా రూ.1,93,484 రికవరీ చేసేందుకు అడిషనల్ పిడి మాధవి లత ఆదేశించారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అల్లా బకాష్ అధ్యక్షతన ఏపీఓ జుబేర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులపై సామాజిక బహిరంగ వేదిక (ఆడిట్) లో భాగంగా ఏపీడి మాధవి లత బహిరంగ విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024 ఆర్థిక సంవత్సరానికి గాను ఉపాధి పనులలో అవినీతి అక్రమాలు ఏమైనా జరిగాయని, గత రెండు వారాల నుండి పనులను పరిశీలించి ఉపాధి కూలీలతో గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా 13 గ్రామపంచాయతీలలో బటనహాల్, నగరుడోన, రామదుర్గం,నంచార్ల,డేగులహాల్ గ్రామాలలో ఎటువంటి అక్రమాలు జరగలేదని, మిగిలిన 8 గ్రామపంచాయతీలలో సుమారు 1,93,484 రూపాయలు అక్రమాలు జరిగినట్లు తెలిపారు. అంతేకాకుండా 12 గ్రామాలకు పెనాల్టీ 27,500 విధించినట్లు వివరించారు. గ్రామాల్లో వలసల నివారణ ధ్యేయంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ పథకం కింద 100 రోజుల పని దినాలను కల్పిస్తున్నాయని, కనుక ఉపాధి హామీ అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వలసలు నివారణే ధ్యేయంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీడి పకీరప్ప, డీవిఓ లోకేశ్వర్, ఎస్టిఎం మల్లికార్జున రెడ్డి, ఎస్ఆర్పి కాంతయ్య, పిఆర్ ఏఈ సోమప్ప, ఏపీవో మాధవ శంకర్, డేగులహాల్ గ్రామ సర్పంచ్ నీలకంఠ,టెక్నికల్ అసిస్టెంట్ మారుతి, మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు , సీఆర్పీలు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందుతుడు అరెస్టు




**నందికొట్కూరు,సెప్టెంబరు 6,ప్రభాతవార్త:**

ఈ నెల 4వ తేదీ ఉదయం పగిడ్యాల మండలం ఎం.ఘణపురం గ్రామంలో సుగాలి నాగమ్మ హత్య కేసులోని ముద్దాయి సుగాలీ లోక్ నాయక్‌ను అరెస్టు చేసినట్లు రూరల్ సి.ఐ.సుబ్రమణ్యం తెలిపారు. శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో సి.ఐ.మాట్లాడుతు ముద్దాయి తన వదిన అయిన సుగాలి నాగమ్మ కొన్ని రోజుల నుండి రైతుపల్లె గ్రామానికి చెందిన ఒక వ్యక్తితో అక్రమ సంభంధం ఏర్పరుచుకొని తన పరువు తీస్తున్నదని, తన ప్రవర్ధన మార్చుకోమని ఎన్ని సార్లు చెప్పిన ఆమె ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో తన వదినను చంపైనా కుటుంబ పరువును కాపాడుకోవాలని 4వ తేదీన ఉదయం ఒక ఇనుపరాడ్ తీసుకొని పోయి ఆమెతో గొడవపడ్డాడని అది చూసిన ఫిర్యాది చంద్రనాయక్ ముద్దాయిని వారించే లోపలే ఇనుపరాడ్‌తో ఆమె తలపై కొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందిందని ఆయన తెలిపారు. సుగాలి లోకనాయక్‌పై మ్చుచుమర్రి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు అయిందని తప్పించుకొని తిరుగుతున్న సుగాలీ లోకనాయక్‌ను 6వ తేదీ ఈస్ట్ ప్రాతకోట గ్రామంలోని కాటమయ్యస్వామి గుడి వద్ద అరెస్టు చేసి,అతని నుండి ఇనుపరాడ్‌నుస్వాదీనం చేసుకొని ముద్దాయిని రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచినట్లు సి.ఐ.తెలిపారు.

## అప్పులబాధతో రైతు ఆత్మహత్య..

**రుద్రవరం, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :**



రుద్రవరం మండలం కోటకొండ గ్రామానికి చెందిన జంగిటినారాయణ (47)అనే రైతు అప్పులబాధను భరిచలేక ఆత్మహత్య చేసుకున్నట్లు రుద్రవరం ఎస్ఐ మహమ్మద్‌రఫీ శనివారం తెలిపారు. మృతుడు ఉన్న ఐదెకరాలకు తోడు నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకుని సాగుచేయగా రెండు సంవత్సరాలు పంటలు సరిగా పండక పోవడంతో అప్పులు తీర్చలేక గతనెల 28న గడ్డిమందు సేవించారన్నారు. కుటుంబీకులు చికిత్స నిమిత్తం నంద్యాల ఉదయానంద ఆసుపత్రికి తీసుకువెళ్లగా కోలుకోలేక శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి భార్య లక్ష్మిదేవి ఫిర్యాదు మేరకు రుద్రవరం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.